

రేపు జిల్లా పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పురుషుల కబడ్డీ జిల్లా జట్టు ఎంపిక పోటీలను ఈనెల 20న నిర్వహిస్తున్నట్లు కబడ్డీ సంఘం జిల్లా అధక్షుడు డాక్టర్ అమిత్‌కుమార్, వి మల్లేశ్‌గౌడ్, సీహెచ్ సంపత్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో పోటీలను నిర్వహిస్తామన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు 85 కిలోలలోపు బరువుకలిగి ఉండాలని తెలిపారు. ప్రతిభ చాటిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు.

- 90 శాతం పూర్తయిన నాట్లు
- నారాయణపూర్ రిజర్వాయర్‌లో తగ్గిన నీటిమట్టం
- తగ్గుతున్న భూగర్భ జలాలు

'ఎల్లంపల్లి' నీటి కోసం ఎదురు చూపులు

గంగాధర, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): యాసంగిలో వరి నాట్లు పూర్తి చేసిన రైతులు ఎల్లంపల్లి నీటి కోసం ఎదురు చూస్తున్నారు. నారాయణపూర్ రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేస్తారని ఆశతో రైతులు వరిసాగు చేశారు. మండల వ్యాప్తంగా 20,500 ఎకరాలు వరి నాట్లు వేస్తుండగా, 3800 ఎకరాల్లో పత్తి, మరో 100 ఎకరాల్లో ఆరుతడి పంట లు,కూరగాయల సాగు చేస్తుంటారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా 90 శాతం వరి నాట్లు పూర్తి చేశారు. ఇప్పుడిప్పుడే నాట్లు పూర్తయినందున బావుల్లో నీరు ఉంది. ప్రస్తుతం ఇబ్బంది లేకపో యినా కొన్ని రోజుల తరువాత నీరు అవసర ముంటుందని రైతులు అంటున్నారు. నార యణపూర్ రిజర్వా యర్‌లో నీరు రోజురోజుకు తగ్గు తోంది. బావుల్లోనూ నీరు తగ్గు తోంది. కాలువను ఆధారం చేసు కుని మండ లంలోని చర్లపల్లి, కొండయ్యపల్లి, లక్ష్మీదేవిపల్లి, నాగిరెడ్డిపూర్‌తో పాటు మల్యాల మండలం రైతులు వరినాట్లు వేశారు. ప్రస్తుతం మొదటి విడత మందు చల్లి రోజుకో మడిని తడుపుతున్నారు. నారయణపూర్ రిజర్వాయర్ నిండితే గంగా. దర, మంగపేట, నారాయణపూర్, లక్ష్మీదేవిపల్లి, నాగిరెడ్డిపూర్, చర్లపల్లి, కొండయ్యపల్లి గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి సాగుకు ఢోకాలేకుండా పోతుంది. ప్రస్తుతం వారం రోజుల వరకు బావుల్లోని నీరు సరిపోతుండగా వాతావరణం వేడి పెరిగితే మడులు ఎండుతాయి. అధికారులు, పాలకులు ముందస్తుగా ఎల్లంపల్లి నుంచి నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.



నారాయణపూర్ రిజర్వాయర్(ఫైల్)

● అధ్వానంగా కాలువలు

నారాయణపూర్ రిజర్వాయర్ కాలువలు అధ్వానంగా ఉన్నాయి. ఎడమ కాలువలో పూడిక పేరుకుపోయి, పెద్దపెద్ద కంప చెట్లు పెరిగి నీటి సరఫరాకు అనుకూలంగా లేవు. కాలువలో ఇసుక, మట్టి పేరుకుపోయింది. కంప చెట్లు పెరిగిపోయి నీటి ప్రవాహానికి ఆటకంగా ఉన్నాయి. ఈ విషయాన్ని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లానా స్పందించడంలేదు. అధికారులు కాలువల్లో పేరుకుపోయిన మట్టి, ఇసుకను తొలగించి, కాలువలో పెరిగిన చెట్లను కొట్టివేయాలని రైతులు కోరుతున్నారు.





ఎడమ కాలువలో పెరిగిన చెట్లు, కాలువపై దారి కోసం తాటి మొద్దులను వేసుకున్న రైతు

'అంగారిక'లో మౌలిక వసతుల కల్పనకు కృషి



అధికారులను వివరాలు అడుగుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, పక్కన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

తిమ్మాపూర్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామకృష కాలనీలో ఉన్న అంగారిక టౌన్‌షిప్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. టౌన్ షిప్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన శనివారం పరి శీలించారు.అధికారులతో పలు అంశాలపై చర్చించి సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపలల్లి రమణా రెడ్డి, మాజీ ఎంపీపీ కుంట రాజేందర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, అంజయ్య, సంపత్‌రెడ్డి, రాము పాల్గొన్నారు.

20 నుంచి సన్న రకం ధాన్యం మిల్లింగ్

● డీఎస్‌వో నర్సింగరావు

కరీంనగర్ రూరల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): రైస్ మిల్లుల్లో ఈనెల 20నుంచి సీఎంఆర్ కోసం సన్నరకం ధాన్యం మిల్లింగ్ ప్రారంభించాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అదికారి జి నర్సింగరావు అన్నారు. శనివారం కరీంనగర్ మండలం మొగ్దుంపూర్ గ్రామంలోని రెండు రైస్ మిల్లులను ఆయన తనిఖీ చేశారు. వానాకాలం సీజన్‌లో సీఎంఆర్ కింద ఆయా మిల్లులకు కేటాయించిన దొడ్డు, సన్నరకం ధాన్యం వివ రాలను అడిగి తెలు సుకున్నారు. రైస్ మిల్లు లోని బియ్యం నాణ్యతను తనిఖీ చేశారు. సోమవారం నుంచి సన్న రకం ధాన్యం మిల్లింగ్ చేసేందుకు అవస రమైన చర్యలు చేపట్టాలని రైస్ మిల్లర్లకు సూచించారు. ఆయన వెంట సివిల్ సప్లయిస్ డీటీ సురేందర్, ఇన్‌స్పెక్టర్ మధు, ఏఎస్‌వో బుచ్చిబాబు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల జాబితాల్లో పేర్లు రానివారు

ఆందోళన చెందవద్దు

కరీంనగర్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రేషన్ కార్డుల జాబితాల్లో పేర్లు రానివారు ఆందోళన చెందవద్దని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందిస్తామని తెలిపారు. రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కుల, సామాజిక, ఆర్థిక సర్వే, పాత రేషన్ కార్డుల ఆధారంగా పేర్లు నమోదు చేశామన్నారు. వీటిలో పేర్లు రాని వారు ఈ నెల 21 నుంచి జరిగే గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రైతు భరోసా పథకంలో భాగంగా వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలను పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు.

ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు

పెండింగ్ జీతాలు ఇప్పించాలి



ప్రభుత్వ ఆసుపత్రిసూపరిండెంట్ డాక్టర్ వీరారెడ్డికి వినతిపత్రం అందిస్తున్న ఆసుపత్రి వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు బండారి శేఖర్

సుభాష్‌నగర్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రి కార్మి కుల పెండింగ్ వేతనాలు ఇప్పించాలని ప్రభుత్వ ఆసుపత్రి వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు బండారి శేఖర్ అన్నారు. శనివారం ఆసుపత్రి సూపరిండెంట్ వీరారెడ్డికి వినతి పత్రం అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, బిల్లులు అందించాల న్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు పి అరుణ్, నాయ కులు ఎస్ రాజు, శంకరమ్మ, అలీమ్, అంజలి, మమత, మల్లేశం, నర్సింగం, విజయ, లత పాల్గొన్నారు.

విద్యార్థులను అన్నిరంగాల్లో తీర్చిదిద్దాలి

● కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించే విధంగా తీర్చిదిద్దాలని, అందుకు అవసరమైన అన్ని వసతులను సమకూర్చుతామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల విద్యాధికారులు, ఇతర ఉన్నతాధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. విద్యాశాఖ అధికారులు తరచుగా పాఠశాలలు, హాస్టళ్లను తనిఖీ చేయాలని ఆదేశించారు. పరీక్షల్లో ప్రతిభకనబరిచే విద్యార్థులకు తరగతుల వారీగా బ్యాడ్జీలు అందించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో విటమిన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ అజయ్‌యాదవ్, జిల్లాసైన్స్ అధికారి జైపాల్‌రెడ్డి, సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్ అశోక్‌రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాశ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, ఎన్‌వైకే కో ఆర్డినేటర్ రాంబాబు, యునిసెఫ్ కో ఆర్డినేటర్ కృష్ణ స్వామి పాల్గొన్నారు.

● అర్హులందరికీ రేషన్‌కార్డులు

జిల్లాలో అర్హులైన వారందరికి రేషన్‌కార్డులను జారీ చేస్తామని, రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామసభల్లో, వార్డు సభల్లో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించవచ్చని, వాటిని పరిశీలించి అర్హులైన వారందరికి కొత్తగా రేషన్‌కార్డులను జారీ చేస్తామని అన్నారు. ప్రజాపాలన ఫారాలతో ఇచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకుంటామని, కుటుంబంలో విభజన అయిన వారు కొత్త కార్డు కోసం చేసిన దరఖాస్తులను పరిశీలిస్తామని తెలిపారు.

విలీనం.. సంపూర్ణం



గెజిట్ విడుదలతో పెరిగిన కార్పొరేషన్ పరిధి

● 66కు చేరిన డివిజన్ల సంఖ్య

కరీంనగర్ టౌన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ కార్పొరేషన్‌లో కొత్తపల్లి మున్సిపాలిటీతో పాటు చింతకుంట, మల్కాపూర్, లక్ష్మీపూర్, బొమ్మకల్, దుర్శేడ్, గోపాల్‌పూర్ గ్రామాలను విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. విలీన ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవా లంటూ ఆయా గ్రామాల ప్రజలు, నగరపాలక సంస్థ పాలక వర్గ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేస్తుందని అను కున్నారు. గెజిట్ విడుదలతో అన్ని సందేహాలు తొలగాయి. గత ఏడాది జనవరి 31తో గ్రామ పంచాయతీల పాలకవర్గ పదవీకాలం ముగిసింది. ప్రత్యేకాధికారులను నియమించిన ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించలేదు. జనవరి చివరి వారంలో లేదా ఫిబ్రవరి మొదటి వారంలో 'స్థానిక సంస్థల' ఎన్నికల నోటిఫికేషన్ విడు దల చేసి ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఆ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తుందనే ప్రచారం జరుగుతోంది. దీంతో విలీన గ్రామాల్లో కూడా ప్రాదేశిక, పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వివిధ పార్టీల నాయకులు సన్నద్ధమ య్యారు. ఈ నేపథ్యంలో కరీంనగర్‌లో గ్రామాలను విలీనం చేయడంతో పంచాయతీ, ప్రాదేశిక ఎన్నికలకు సిద్ధమవుతున్న నేతలు ఒక్క సారిగా ఆలోచనలో పడ్డారు.

● మారనున్న డివిజన్ల ముఖచిత్రం... రిజర్వేషన్లు

కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధి పెరుగడంతో డివి జన్ల సంఖ్య 60 నుంచి 66 వరకు పెంచుతూ గెజిట్ జారీ అయింది. దీంతో డివిజన్ల ముఖ చిత్రంతోపాటు రిజర్వేషన్లు మారే అవకాశాలుంటాయని భావిస్తున్నారు. డివి జన్ల పరిధి, రిజర్వేషన్లు ఎలా ఉంటాయో తెలియక ప్రస్తుత కార్పొరేటర్లతోపాటు ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్న నేతలు కూడా అయోమయానికి గురవుతున్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఐదేళ్ల క్రితం కొత్తపల్లి మేజర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయడంతో పట్టణీకరణ వేగంగా జరుగుతుందని అంతా భావించారు. రాజకీయనాయకులు కూడా తొలిసారి పాలక వర్గంలో అడుగు పెట్టిందుకు ఉత్సాహం చూ పారు. మొదటిసారి పాలకవర్గసభ్యులు రెండోసారి పోటీ చేసేందుకు ఇప్పటికే రాజకీయ పావులు కదుపుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్తపల్లి మున్సిపాలిటీని కరీంనగర్ కార్పొ రేషన్‌లో విలీనం చేయడం అక్కడి నేత లకు మింగుడు పడటం లేదు. కరీం నగర్ అర్బన్ ఏరియాను మరింత పెంచు తూ గ్రేటర్ దిశ గా మార్చే ఆలోచనలో ప్రభుత్వం విలీనం నిర్ణయం తీసుకుందని, దీనితో మరింత వేగంగా అభివృద్ధి జరుగుతుందని అధికారపార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు.

● విలీన గ్రామాల్లో వ్యతిరేకత

ఐదేళ్ల క్రితం విలీనం చేసిన ఎనిమిది గ్రామాల్లో ఇప్పటికీ కనీస సౌకర్యాలు కల్పించలేదు. గ్రామపంచాయతీలుగా ఉన్నప్పుడే బాగుండేదని అక్కడి ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో మరో ఆరు గ్రామాలను విలీనం చేయడంతో పన్నుల భారం మోపడం తప్పా వారికి ఒరిగేదేమి ఉండదని అక్కడి ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శివారుకాలనీల్లో ఇప్పటికీ మౌలిక వసతులు లేవు. నగరపాలక సంస్థలో ఉన్న అరకొర నిధులతో అభివృద్ధి పనులు చేపట్టలేకపోతున్నామని, ప్రభుత్వం విలీన గ్రామాలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని ఇప్పటికే మేయర్ యాదగిరి సునీల్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. గెజిట్ విడుదలవడంతో కరీంనగర్‌తోపాటు విలీన గ్రామాల్లో రాజకీయ, అభివృద్ధి, రిజర్వేషన్లు, ఎన్నికల వంటి అంశాలపై ఆసక్తికర చర్చ మొదలైంది.

'మెడికల్ కళాశాలలపై విచారణ జరిపించాలి'

భగత్‌నగర్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లోని ప్రైవేట్ మెడికల్ కళాశాలల్లో వసూలు చేస్తున్న ఫీజులు, విద్యార్థులకు కలిస్తున్న ఏర్పాట్లపై విచారణ జరపించాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ఎఫ్ఐ) నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు శనివారం వినతి పత్రం అందజేశారు. అనంతరం యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి మాటాడారు. కార్య క్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు తాటి కొండ రవి, నాయ కులు మణికంఠ, కోటేష్, తిరుపతి పాల్గొన్నారు.

ఉద్యమకారులను ప్రభుత్వంలో భాగస్వాములను చేయాలి

● ఈనెల 29న ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల సభ

● తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం



మాట్లాడుతున్న గజ్జెల కాంతం

గణేశ్‌నగర్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంతిరెడ్డి ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వంలో భాగస్వాములను చేయాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం అన్నారు. శనివారం కరీంనగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 29న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ టీఆర్‌ఎస్‌ను అధికారం కోసమే ఏర్పాటు చేశారని విమర్శించారు. 1969 నుంచి కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పదవులు ఇస్తానన్నా కూడా పక్కనపెట్టి తెలంగాణ కావాలని పదవుల త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. సీఎం కేసీఆర్ తెలంగాణ సెంటిమెంటుతో పార్టీ ఏర్పాటు చేసి పదవుల కోసం పాకులాడారు తప్ప ఎంపీగా కనీసం పార్లమెంట్‌లో తెలంగాణపై చర్చించలేదని విమర్శించారు. తెలంగాణ కోసం పెట్రోల్ 1200 మంది అమరులైనారని గుర్తు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఉద్యమకారుడికి, అమర వీరుల కుటుంబాలకు గుర్తింపు కార్డు, జీవన భృతి కింద నెలకు 25 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు రైలు, బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. రాష్ట్రంలోని ఉద్యమకారులు, మేధావులు, న్యాయవాదులు, విద్యార్థి, యువజన నాయకులు, కళాకారులు, ఉద్యోగులు, కార్మికులు, అన్ని కులసంఘాల నాయకులు భారీ ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సభకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో గజ్జల ఆనంద్, సముద్రాల అజయ్, జీఎస్ ఆనంద్ పాల్గొన్నారు.

'గణతంత్ర' వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

● అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్

కరీంనగర్ టౌన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని పోలీస్ కవాతు మైదానంలో ఈనెల 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవానికి విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేడుకలకు స్టేజీ, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, అలంకరణ తదితర ఏర్పాట్లు ఇప్పటి నుంచే చేపట్టాలని సూచించారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన శకటాలను ప్రదర్శించాలని, ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహనకు స్టాల్స్ ఏర్పాటు చేయాలని, 108, 102, బాలరక్షక్, సఖి వాహనాలను ప్రదర్శనలో ఉంచాలని సూచించారు. ప్రశంసా పత్రాలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు ఉత్తమ సేవలందిస్తున్న ఉద్యోగుల జాబితా పంపించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్, డీఆర్వో పవన్‌కుమార్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, ఆర్డీవో మహేశ్వర్ పాల్గొన్నారు.

గ్రామ స్థాయి నుంచి.. జాతీయ స్థాయికి..
● భారత మహిళా ఖోఖో జట్టు కోచ్‌గా రాణిస్తున్న నరేశ్ 6

'వేస్ట్ టు వెల్త్' కింద అగరు బత్తుల తయారీ
● కరీంనగర్ జైలులో 'మై నేషన్' బ్రాండ్‌తో ఉత్పత్తి
● ఆలయాల్లో పూజకు వాడిన పూల వినియోగం
● త్వరలో పూర్తిస్థాయి ఉత్పత్తి
7

మోసాలపై ఉక్కుపాదం 8

ముగిసిన 'నవోదయ' ప్రవేశపరీక్ష

చొప్పదండి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 34 కేంద్రాలలో శనివారం నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 6,806 మంది విద్యార్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 5,064 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 1,742 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. 74.4శాతం మాత్రమే పరీక్ష రాశారు. పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ మంగ తాయారు తెలిపారు. పరీక్ష ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన కలెక్టర్, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్‌యూ పీజీ పరీక్షల ఫీజు షెడ్యూల్ విడుదల

గణేశ్‌నగర్, జనవరి18 (ఆంధ్రజ్యోతి): శాతవాహన యూనివర్సిటీ ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షల రుసుమును జనవరి 29లోపు చెల్లించాలని యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగప్రసద్ ఒక ప్రకటనలో తెలిపారు. 2016-2017 సంవత్సరం కోర్సుల్లో చేరిన వారికి ప్రత్యేక రుసుముతో ఒకసారి అవకాశం కల్పించినట్టుగా తెలిపారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలని శాతవాహన విశ్వవిద్యాలయ పరీక్షలు నియంత్రణ అధికారి సూచించారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

మేడిపల్లి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): రంగాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.13,820 స్వాధీనం చేసుకున్నారు. సమాచారం మేరకు దాడి చేసి ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్యామ్‌రాజ్ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

కరీంనగర్ రూరల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలం దుబ్బపల్లిలో శనివారం సివిల్ సప్లయిస్ అధికారులు దాడి చేసి మూడు క్వింటాళ్ళ రేషన్‌బియ్యం పట్టుకున్నారు. స్థానికుల ఫిర్యాదు మేర కు సాగర్ అనే వ్యక్తి ఇంట్లో డిప్యూటీ తహసీల్దార్ సురేందర్, ఇన్‌స్పెక్టర్ మధు తనిఖీ చేశారు. ఇంట్లో నిల్వ ఉంచిన మూడు క్వింటాళ్ళ రేషన్‌బియ్యం స్వాధీనం చేసుకుని సాగర్‌పై కేసు నమోదు చేశారు.



భారత మహిళల ఖోఖో జట్టుతో నరేశ్

గ్రామ స్థాయి నుంచి.. జాతీయ స్థాయికి..

● భారత మహిళా ఖోఖో జట్టు కోచ్‌గా రాణిస్తున్న నరేశ్

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): నిరంతర సాధన, కఠోర శ్రమతో భారతదేశ ఖో..ఖో.. జట్టుకు కోచ్‌గా శిక్షణను అందిస్తూ అందరి మన్ననలను అందుకుంటున్నాడు ఉమ్మడి జిల్లాకు చెందిన ఇస్లావత్ నరేష్. గతంలో క్రీడాకారుడిగా రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించాడు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం బంజరుపల్లి తండాకు చెందిన ఇస్లావత్ నరేష్ ఖో ఖో క్రీడా కారుడిగా అంచెలంచెలుగా ఎదిగి భారత మహిళల ఖో ఖో జట్టుకు శిక్షకుడిగా ఎంపికయ్యాడు. ఈనెల 13 నుంచి 19వ తేదీ వరకు ఢిల్లీలో జరుగుతున్న మొదటి ప్రపంచ కప్ ఖో ఖో పోటీల్లో భారత మహిళల జట్టుకు కోచ్‌గా సేవలందిస్తున్నాడు. నరేష్ హుస్నాబాద్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదో తరగతి పూర్తి చేశాడు. అతడి ప్రతిభను గుర్తించిన వ్యాయామ ఉపాధ్యాయుడు కె సదానందం ఖో ఖోలో శిక్షణ అందించాడు.

● జాతీయ స్థాయిలో పతకాలు



సబ్ జూనియర్, జూనియర్ విభాగాల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపడంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ ఖో ఖో క్రీడా అకాడమీ కోచ్‌లు అతడికి అకాడమీలో ప్రవేశం కల్పించారు. 2000-2002 సంవత్సరం వరకు నరేష్ అకాడమీలో శిక్షణ పొందుతూ ఇంటర్ విద్యను పూర్తి చేశాడు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి 2002లో హైదరాబాద్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో నరేష్ పాల్గొన్నాడు. 2004లో తెలంగాణ రాష్ట్ర సీనియర్స్ ఖో ఖో జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి పంజాబ్ రాష్ట్రంలో జరిగిన జాతీయ పోటీల్లో రాష్ట్ర జట్టుకు కాంస్య పతకం సాధించి పెట్టాడు. సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో 30 జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడం విశేషం.

● స్పోర్ట్స్ కోటాలో రైల్వేలో ఉద్యోగం

ఖో ఖో క్రీడాకారుడిగా ప్రతిభ చాటుతూ 2004లో స్పోర్ట్స్ కోటాలో రైల్వేలో ఉద్యోగం సాధించాడు. 2009లో ఉత్తరప్రదేశ్‌లో జరిగిన జాతీయ ఖో ఖో పోటీల్లో సీనియర్స్ రైల్వే జట్టులో పాల్గొని బంగారు పతకం సాధించడంలో ముఖ్య పాత్ర పోషించాడు. 2015లో బెంగళూరు ఎన్‌ఐఎస్ సెంటర్‌లో కోచ్‌గా శిక్షణ పూర్తి చేసి 2016లో సౌత్ సెంట్రల్ రైల్వే జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గా విధులు నిర్వహించాడు. 2018 నుంచి ఇప్పటి వరకు తెలంగాణ సీనియర్స్ రాష్ట్ర జట్టుకు కోచ్‌గా వ్యవహరి స్తున్నాడు. 2024 రైల్వే సౌత్ సెంట్రల్ జట్టుకు, భారత రైల్వే జట్టుకు కోచ్‌గా వ్యవహరించాడు.



ఇస్లావత్ నరేశ్

● ప్రపంచ కప్‌లో..

2024 మహారాష్ట్రలోని పూణేలో జరిగిన అల్టిమేట్ ఖో ఖో పోటీల్లో చెన్నై క్విక్ గన్స్ జట్టుకు నరేష్ కోచ్‌గా వ్యవహరించి పలువురి మన్ననలను అందుకున్నాడు. అనంతరం ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నరేష్‌ను ప్రపంచకప్‌లో పాల్గొనే భారత మహిళల జట్టుకు కోచ్‌గా నియమించింది. దీంతో నరేష్ 30 రోజుల పాటు ఢిల్లీలో ఉండి భారత మహిళా జట్టుకు శిక్షణను అందించాడు. ఈనెల 13 నుంచి 19వ తేదీ వరకు ఢిల్లీలో జరుగుతున్న ప్రపంచ కప్ ఖో ఖో పోటీల్లో నరేష్ తన సేవలను అందిస్తూ అందరి ప్రశంసలను అందుకుంటున్నాడు.

కొండగట్టు ఈవోగా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్‌రావు

మల్యాల, జనవరి 18(ఆంధ్రజ్యోతి): కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం ఈవోగా టి.శ్రీకాంత్‌రావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఈవో రామకృష్ణరావు హైదరాబాద్‌లో ని గణేష్ టెంపుల్‌కు బదిలీ కాగ ఆయన స్థానంలో వేములవాడ ఈవో వినోద్ ఇన్నాళ్ల ఇన్‌చార్జీగా విధులు నిర్వహించారు. వరంగల్‌లో విధులు నిర్వహిస్తున్న ఎండోమెంట్ డిప్యూటి కమిషనర్ టి.శ్రీకాంత్‌రావును ఈ నెల 7న కొండగట్టు ఈవోగా నియమించడంతో శనివారం విధుల్లో చేరారు. అంతకు ముందు నూతన ఈవో స్వామి వారి సన్నిధిలో పూజలు నిర్వహించి దేవస్థానం పరిసరాలు పరిశీలించారు. కొండపై అధికారులతో కలసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ దేవస్థానం అభివృద్ధికి కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆక్రమణకు గురవుతున్న భూముల వివరాలు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏఈవో అంజయ్య, పర్యవేక్షకులు చంద్రశేఖర్, సునీల్, హరిహరనాథ్ పాల్గొన్నారు



బాధ్యతలు స్వీకరిస్తున్న ఈవో శ్రీకాంత్‌రావు



ధర్మపురిలో మాట్లాడుతున్న ఏపూరి సోమన్న

ఎస్సీ వర్గీకరణ పోరాటానికి కదిలి రావాలి

ధర్మపురి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ కోసం పోరాటం చేసేందుకు ప్రతీ ఒక్కరు కదిలి రావాలని ప్రముఖ కళాకారుడు, ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించే వేయి గొంతుకలు, లక్ష డప్పులు మాదిగల మహా ప్రదర్శన కోసం ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సోమన్న మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణ కోసం మాదిగలు నిర్వహించే పోరాటానికి ప్రతీ ఒక్కరు మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ నిర్వహించే పోరాటానికి అడ్డుపడే స్వార్థపరుల కుట్రలను మాదిగ జాతి తిప్పికొట్టాలన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాలుగా చేస్తున్న వర్గీకరణ పోరాటానికి మద్దతు ప్రకటించి ముందుండాలన్నారు. అంతకు ముందు ఆయన అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో వేయి గొంతుకలు, లక్ష డప్పులు రాష్ట్ర కో ఆర్డినేటర్ ఒల్లాల వాణి, జిల్లా కో ఆర్డినేటర్ ప్రముఖ కళాకారులు రామంచ భరత్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం, ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి చిర్ర లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్, రాష్ట్ర నాయకులు రాజమల్లయ్య, లక్ష్మణ్, అమూల్య పాల్గొన్నారు.



చంద్రారెడ్డి(ఫైల్)

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

తిమ్మాపూర్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపల్లి గ్రామం వద్ద రాజీవ్ రహదారిపై బైకుపై వెళుతున్న వ్యక్తిని వెనుక నుంచి కారు ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎల్ఎండీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపల్లి గ్రామానికి చెందిన గోలి చంద్రారెడ్డి(59) అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై తన పొలం వద్దకు వెళ్లాడు. తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో కొత్తపల్లి స్టేజీ వద్ద ఉదయం హైదరాబాద్ నుంచి కరీంనగర్ వైపునకు వెళుతున్న (ఏపీ09సీ డబ్ల్యూ0014) కారు వేగంగా బైక్‌ను ఢీకొట్టింది. చంద్రారెడ్డి రోడ్డుపై పడిపోవడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. చంద్రారెడ్డి భార్య గోలి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ..

జగిత్యాల క్రైం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన ప్రమాదంలో ఓ మహిళ శుక్రవారం రాత్రి మృతి చెందింది. పట్టణంలోని బేడబుడుగ జంగాల కాలనీకి చెందిన తుర్పాటి తిరుపతమ్మ(40) అనే మహిళ ప్రధాన రహదారి దాటు తుండగా కరీంనగర్ నుంచి జగిత్యాల వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుతూ ఢీ కొట్టాడు. దీం తో తిరుపతమ్మకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే తిరుపతమ్మ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తిరుపతమ్మ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డుప్రమాదంలో ఇద్దరికి గాయాలు

సుల్తానాబాద్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ పట్టణంలోని రాజీవ్ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. కరీంనగర్‌కు చెందిన చంద్రశేఖర్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై పెద్దపల్లి నుంచి కరీంనగర్ వెళ్తున్నాడు. అదే సమయంలో సుల్తానాబాద్ శ్రీరాంనగర్‌కు చెందిన అబ్దుల్ కరీం అనే వ్యక్తి సైకిల్‌పై వస్తుండగా ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు కిందపడి గాయపడ్డారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వారిని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

ఎండపల్లి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): భార్య కాపురానికి రావడంలేదని మనస్తాపానికి గురై మండలానికి చెందిన ఓ యువకుడు శనివారం ఉదయం చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెల్గటూర్ ఎస్ఐ ఉమాసాగర్ వివరాల ప్రకారం.. ఎండపల్లికి చెందిన మానుపాటి రమేశ్ (38)కు 20 ఏళ్ల క్రితం చొప్పదండి మండలం వెదురుకట్ట గ్రామానికి చెందిన పద్మతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొన్నేళ్లుగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. 2017లో పద్మ తన భర్త రమేశ్‌పై వరకట్నం కేసు కూడా పెట్టింది. రమేష్ కొన్ని రోజులు భార్యతో వెదురుకట్టలో కలిసి ఉన్నాడు. తమ సొంత గ్రామమైన ఎండపల్లికి వెళ్లి ఉందామని భార్యను అడగగా ఆమె అంగీకరించలేదు. దీంతో రమేశ్ ఒక్కడే సొంత గ్రామానికి వెళ్లి ఉంటున్నాడు. నాలుగు నెలలుగా రమేశ్ మానసిక పరిస్థితి సరిగ్గా ఉండడం లేదు. భార్య కాపురానికి రాకపోవడంతో మనస్తాపానికి గురై ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తల్లి లచ్చవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఉరేసుకొని యువతి..

కోనరావుపేట, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కోనరావుపేట మండలం గోవిందరావుపేట తండాకు చెందిన యువతి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. గోవిందరావుపేట తండాకు చెందిన బానోతు గంగోత్రి (23) ఫిట్స్, మతిస్థిమితం లేక బాధపడుతోంది. ఆస్పత్రుల్లో చూపించిన నయం కాలేదు. పది రోజులుగా విపరీతమైన తలనొప్పితో బాధపడుతోంది. ఆరోగ్యం బాగా లేకపోవడంతో జీవితం మీద విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో శనివారం దూలానికి ఉరేసుకుంది. గంగోత్రి తండ్రి లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్‌రెడ్డి తెలిపారు.

బీరు బాటిల్‌లో రబ్బర్ ముక్క

జగిత్యాలరూరల్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): జగిత్యాల అర్బన్ మండలంలోని ధరూర్‌లో గల ఓ వైన్స్ దుకాణంలో శనివారం మధ్యాహ్నం ఓ బీర్ బాటిల్‌లో రబ్బరు ముక్క గమనించిన కొనుగోలుదారుడు వైన్స్ యజమానులను ప్రశ్నించాడు. పలువురు యవకులు ఓ వైన్స్‌లో ఆర్‌సీ బీర్లను కొనుగోలు చేసి చూడగా బీర్‌లో రబ్బర్ ముక్క రావడంతో అవాక్కయ్యారు. వెంటనే కొనుగోలుదారుడు వైన్స్‌కి వచ్చి నిర్వాహకులను ప్రశ్నించాడు. దీంతో వైన్స్ నిర్వాహకుడు పొంతనలేని సమాధానాలు చెప్పడమేకాకుండా బాధ్యతారహితంగా వ్యవహరిం చారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులు విచారణ జరిపి సదరు వైన్స్‌పై చర్యలు తీసుకోవాలని కోరాడు.

జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో జట్టు సత్తా చాటాలి



మాట్లాడుతున్న మేయర్ సునీల్‌రావు

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో రాష్ట్ర జట్టు సత్తా చాటాలని మేయర్ సునీల్‌రావు అన్నారు. శనివారం కరీంనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి బాలుర హ్యాండ్‌బాల్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించి మాట్లాడారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. క్రీడాకారులు లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయని సూచించారు. తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో హ్యాండ్‌బాల్ క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటే క్రీడాకారులను జాతీయస్థాయిలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక చేయనున్నామన్నారు. కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బసవని లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలను నిర్వహించనున్నామన్నారు. ఈ పోటీ ల్లో 10 ఉమ్మడి జిల్లాల నుంచి 200మంది క్రీ డాకారులు, 50 మంది అధికారులు పాల్గొంటున్నారని అన్నారు. వీరందరికీ మూడు రోజుల పాటు ఉచిత వసతి సౌకర్యాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహిపాల్, గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, డీవైఎస్ఓ శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ పరిశీలకులు దీపక్ ప్రసాద్, జుంజుపల్లి వివేక్, జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆనంద్ కుమార్, నెమలికొండ ప్రభాకర్, కోచ్ మూల వెంకటేష్, జిల్లా సంఘ కోశాధికారి కనకయ్య, రాష్ట్ర హ్యాండ్‌బాల్ సంఘ రెప్రిస్ బోర్డు కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

● అనుమానాస్పదుడిగా భావించి దాడి చేసిన స్థానికులు



రాజేందర్(ఫైల్)

వేములవాడ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : అనుమానాస్పద వ్యక్తిగా భావించి స్థానికులు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డ ఓ యువకుడు చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ నెల 15వ తేదీ బుధవారం తెల్లవారుజామున వేములవాడ పట్టణంలో చోటు చేసుకున్న సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మంచిర్యాల జిల్లా జెండా వెంకటాపురం గ్రామానికి చెందిన ఎసుకూరి రాజేందర్ (27) అనే యువకుడు ఈనెల 15వ తేదీ తెల్లవారుజామున తన స్నేహితులతో కలిసి రాజరాజేశ్వర స్వామి దర్శనం కోసం బైక్‌పై వస్తూ దారితప్పి భగవంతరావునగర్‌లోని తాటికొండ రాజయ్య ఫంక్షన్ హాల్ వైపునకు వెళ్లారు. ఆ సమయంలో అక్కడే ఉన్న కొందరు యువకులు వారిని అడ్డగించి ఎవరంటూ ప్రశ్నించారు. సమాధానం చెప్పేందుకు తడబడడంతో దొంగలుగా భావించిన స్థానికులు చితకబాదారు. తాము ఫలానా చోట పనిచేస్తున్నామని చెప్పిన వినకుండా విచక్షణారహితంగా చితక బాదారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన రాజేందర్‌తోపాటు మరొకరిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. నాలుగు రోజులుగా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాజేందర్ శనివారం మృతి చెందినట్లు వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు. పదేళ్ల కింద తల్లిదండ్రులను కోల్పోయిన రాజేందర్ పనులు సరిగా లేకపోవడంతో జీవనోపాధి కోసం మామిడి తోటలో పనిచేసేందుకు 15 రోజుల క్రితమే వేములవాడకు వచ్చాడని తెలుస్తోంది. ఇదిలా ఉండగా అనుమానాస్పద వ్యక్తులుగా భావిస్తూ స్థానిక యువకులు కొందరు విచక్షణారహితంగా దాడికి దిగి ఒకరి మృతికి కారణమైన ఘటనను పోలీసు శాఖ తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ దాడిలో పాలుపంచుకున్న యువకుల వివరాల కోసం సీసీ ఫుటేజీని పరిశీలించామని, నిందితులను గుర్తించామని, వారిని పట్టుకునేందుకు గాలింపు చేపట్టామని పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సంచలనాలకు చిరునామా బడే చొక్కారావు



బడే చొక్కారావు అలియాస్ దామోదర్(ఫైల్)

మంథని, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో తూర్పు అడవుల్లో విప్లవోద్యమాన్ని ఉరకలెత్తించిన మావోయిస్టు రాష్ట్ర పార్టీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ మల్లన్న మూడు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దులో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృత్యువాత పడ్డారు. ఎన్‌కౌంటర్‌లో దామోదర్ మృతి చెందినట్లు మావోయిస్టు పార్టీ అధికారికంగా శనివారం ప్రకటన విడుదల చేఇంది. మంథని నియోజకవర్గ సరిహద్దుకు సమీపంలో ఉన్న ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన బడే చొక్కారావు అలియాస్ దామోదర్ యువకుడిగా ఉన్నప్పుడే మావోయిస్టుల్లో చేరారు. తొలుత ఏటూరు నాగారం దళంలో సభ్యుడిగా పని చేసిన చొక్కారావు మహదేవపూర్-ఏటూరు నాగారం ఎల్‌జీఎస్ కమాండ్‌గా నియమితుల య్యారు. ఈక్రమంలోనే మహదేవపూర్ పోలీసుస్టేషన్‌ను బస్సు బాంబ్‌తో పేల్చి వేసిన ఘటనలో కీలక పాత్ర పోషించారు. కాటారంలో ఫారెస్టు గెస్టుహౌజ్, ఎంపీడీవో ఆఫీసులను పేల్చివేయడం, పోలీసు ఇన్‌ఫార్మర్ల పేరుతో అనేక మంది పై దాడులు, కొందరిని చంపిన సంఘటనలు, పలు ఎన్‌కౌంటర్లలో తృటిలో తప్పించుకున్నారు. ఉమ్మడి జిల్లాలో నితూర్పు డివిజన్‌కమిటీ కార్యదర్శిగా, ఖమ్మం-కరీంనగర్-వరంగల్ (కేకేడబ్ల్యూ పీ) కమిటీ కార్యదర్శిగా, జయశంకర్ భూపాలపల్లి-ములుగు-వరంగల్-పెద్దపల్లి (జేఎండబ్ల్యూపీ) కమిటీ అధికార ప్రతినిధిగా పనిచేశారు. మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ గా గత ఏడాది జనవరి నెలలోనే బడే చొక్కారావును పార్టీ కేంద్ర కమిటీ నియమించింది. ఈ క్రమంలో ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో ఆయన మృతి చెందారు. దీంతో దామోదర్ 30 ఏళ్ల విప్లవోద్యమ జీవితం ముగిసింది.

ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ చోరీ



కాపర్‌వైరు చోరీకి గురైన ట్రాన్స్‌ఫార్మర్

గంగాధర, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): గంగాధర మండలం ఉప్పరమ ల్యాలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పరమల్యాలో వ్యవసాయ సాగు పంపు మోటర్ల కోసం ఎస్ఎస్ 15 నంబరు గల 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ను విద్యుత్ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్‌కు నాలుగు బావుల మోటర్లు నడుస్తుంటాయి. కాగా శుక్ర వారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్‌ను కిందపడేసి అందులోని కాపర్ వైరును ఎత్తుకెళ్లారు. ఉదయం పొలానికి నీరు పెట్టడానికి వచ్చిన రైతులు మోటర్ ఆన్ చేయగా కరెంటు సరఫరా లేదు. ట్రాన్స్‌ఫార్మర్ ఫీజు కొట్టేసి ఉంటుందనే అనుమానంతో అక్కడికి వెళ్లి చూశారు. ట్రాన్స్‌ఫార్మర్ కిందపడేసి ఉండడంతో విషయాన్ని ఏఈ రాంమోహన్‌కు తెలియజేశారు. ఏఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు న్నామని ఎస్సై తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యాయత్నం

● చికిత్సపొందుతూ యువకుడి మృతి

ముత్తారం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోతారం గ్రామానికి చెందిన బండ రామకృష్ణ (32) అనే యువకుడు ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా చికిత్సపొందుతూ శనివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బండ రామకృష్ణ అనే యువకుడు పెయింటింగ్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పనిలో డబ్బులు రాకపోవడంతో అప్పులపాలయ్యాడు. దీంతో ప్రతిరోజు ఇంట్లో కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో తొమ్మిదో తేదీన పురుగుల మందు తాగాడు. గమనించిన భార్య మానస, కుటుంబసభ్యులు మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

ధర్మపురిలో భక్తుల రద్దీ

ధర్మపురి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది.. పుష్య మాసం సందర్భంగా క్షేత్రానికి భారీగా భక్తులు తరలి వచ్చారు. గోదావరిలో భక్తులు స్నానాలు ఆచరించారు. నరసింహుని ఆలయంలో భక్తులు అభిషేకాది పూజలు, కుంకుమార్చన, స్వామి వారల నిత్య కల్యాణం జరిపించారు. స్వామి వారలకు ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, వేద పారాయణదారు పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ పూజలు నిర్వహించారు. భక్తులకు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది సేవలు అందించారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అభిషేక్ పౌరోహితులు బొజ్జ సంతోష్‌కుమార్, సంపత్ కుమార్, రాజగోపాల్ పాల్గొన్నారు.

అంజన్న సన్నిధిలో భక్తుల పూజలు

మల్యాల, జనవరి 18(ఆంధ్రజ్యోతి): కొండగట్టు అంజనేయస్వామి సన్నిధానం శనివారం భక్తులతో సందడిగా మారింది. వేలాదిగా వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో అభిషేక పూజలు చేశారు. అనంతరం బేతాళుడు, శ్రీరాముల వారిని కూడా దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు. జగిత్యాల ఆర్డీవో మధుసూధన్ కుటుంబసమేతంగా అంజన్నను దర్శించుకున్నారు

● కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో కొండగట్టు అంజన్న సన్నిధికి వచ్చె భక్తుల సౌకర్యార్థం ఆరు సిమెంట్ బెంచీలను అందజేశారు. ట్రస్టు నిర్వహకులు గంగిశెట్టి జగదీశ్వర్ పాల్గన్నారు.



కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తులు



మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ఎ వజీర్

ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

గణేశ్‌నగర్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్ 1535 సెంట్రల్ అధ్యక్షుడు వజీర్ అన్నారు. శనివారం యూనియన్ కరీంనగర్ రీజియన్ మొదటి జనరల్ బాడీ సమావేశం నగరంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించారు. కొత్తగా యూనియన్‌లోకి వచ్చిన కార్మికులను ఆయన ఆహ్వానించారు. ఈసందర్భంగా వజీర్ మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని, ఈపీఎఫ్ టు జీపీఎఫ్ అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో రీజినల్ సెక్రెటరీ జమీరుద్దీన్ సిద్ధికి, ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, కోశాధికారి నాగేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, నగేష్, శ్రీనివాస్, మూర్తి, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

- కరీంనగర్ జైలులో 'మై నేషన్' బ్రాండ్‌తో ఉత్పత్తి
- ఆలయాల్లో పూజకు వాడిన పూల వినియోగం
- త్వరలో పూర్తిస్థాయి ఉత్పత్తి



మై నేషన్ అగరబత్తుల పాకెట్‌ను కలెక్టర్ పమేలా సత్పతికి అందిస్తున్న జైళ్లశాఖ డీజీ సౌమ్యమిశ్రా



వేస్ట్ టు వెల్త్ కింద అగరు బత్తుల తయారీ

కరీంనగర్ క్రైం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా జైలులో అగరు బత్తీల తయారీని జైళ్ల శాఖ ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. ఆలయాల్లో వాడిన పూలతో జైలులోని ఖైదీలతో ఈ అగరు బత్తీల తయారీని చేపట్టింది. ఈ జైలులో ఇప్పటికే ఫర్నిచర్ ఇండస్ట్రీ, ఫినాయిల్, మాస్క్‌ల తయారీలతోపాటు నర్సరీ, మే నేషన్ పేరిట కరీంనగర్‌లో రెండు పెట్రోల్ బంక్‌లను నిర్వహిస్తున్నారు. జిల్లా జైలులో 300కు పైగా ఖైదీలు ఉన్నారు. వారికి జైలులో వివిధ వృత్తుల్లో శిక్షణ ఇస్తూ విడుదల అయిన తరువాత వారు సొంత కాళ్లపై నిలబడి ఉపాధి పొందేందుకు మార్గం చూపుతున్నారు. కొందరు ఖైదీలు జైలులోనే స్టీల్ ఫర్నిచర్ ఇండస్ట్రీ, నర్సరీ, మాస్కుల తయారీ, ఫినాయిల్ తయారీతో ఉపాధి పొందుతున్నారు. తాజాగా అగరు బత్తీల తయారీని చేపట్టారు. అగరు బత్తీల తయారీకి ప్రధానంగా ముడి సరుకు పూలు..



● **తయారీ ఇలా..**

ఆలయాల్లో ఉపయోగించిన పూలు, భక్తులు సమర్పించే పూల దండలు, వ్యాపారుల వద్ద వాడిపోయిన పూలను జైలు సిబ్బంది నిత్యం సేకరిస్తారు. ఆ పూలను శుభ్రపరచి వారం రోజులపాటు ఆరబెడతారు. ఎండిన పూలను పొడిగా మార్చి అగరు బత్తీలుగా తయారు చేస్తారు. మార్కెట్‌లో లభించే అగరు బత్తీలు బొగ్గు, ఇతర రసాయాలతో తయారు చేస్తుంటారు. జైలులో తయారు చేసే అగరుబత్తీలు సహజసిద్ధంగా పూలతో తయారు చేస్తుండడం, ఎలాంటి రసాయనాలు ఉపయోగించరు. వీటికి మార్కెట్‌లో డిమాండ్ ఉంటుందని జైలు అధికారులు అంచనా వేస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో దేవుడికి ఉపయోగించి తొలగించిన పూలతో టీటీడీ అగరు బత్తీల తయారీని చేపట్టింది. ఇదే స్ఫూర్తిగా తీసుకుని జైళ్లశాఖ కరీంనగర్ జిల్లా జైలులో మొట్టమొదటిసారిగా అగరుబత్తీల తయారీకి శ్రీకారం చుట్టింది.

ఈ పూలను దేవాలయాల నుంచి సేకరించాలని జైళ్ల శాఖ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా జైలులో అగరు బత్తీల తయారీకి అవసరమైన పూలను వేములవాడ, స్థానిక ఆలయాలు, పూల వ్యాపారుల నుంచి సేకరించాలని నిర్ణయించారు. ఈ మేరకు వేములవాడ ఆలయం, స్థానికంగా ఉన్న వివిధ ఆలయాలతోపాటు పూలవ్యాపారులతో చర్చించారు.

● **'మై నేషన్' అగరు బత్తుల విడుదుల**

మై నేషన్ బ్రాండ్ పేరుతో ఎన్విరాన్‌మెంటల్ ఫ్రెండ్లీ ఫ్లవర్ ఇన్‌సెన్స్ స్టిక్స్‌ను జైళ్లశాఖ డీజీ సౌమ్య మిశ్రా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి శనివారం విడుదల చేశారు. కరీంనగర్ జిల్లా జైలులో జరిగిన ఒక కార్యక్రమంలో మై నేషన్ అగరుబత్తీల ప్యాకెట్లను మార్కెట్‌లోకి విడుదల చేస్తూ మొదట అధికారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తయారీ విధానాన్ని డీజీ పరిశీలించారు. అనంతరం జైలులో ఖైదీలకు అందిస్తున్న వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఐజీ మురళిబాబు, డీఐజీ ఎం సంపత్, జైలు సూపరింటెండెంట్ కె శ్రీనివాస్, వైద్య అధికారి కె వేణుగోపాల్, జైలర్లు పి శ్రీనివాస్, బి రమేష్, యు పరుశరాం, డిప్యూటీ జైలర్లు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ సుధాకర్‌రెడ్డి, ఎల్ రమేష్, ఎస్ అజయ్‌చారి, ఎన్ సంగీత, సిబ్బంది పాల్గొన్నారు.



అగరు బత్తీలను పరిశీలిస్తున్న జైళ్లశాఖ డీజీ సౌమ్య మిశ్రా

ఇంటర్నెట్ సేవలు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలి



టీవీ ఫైబర్‌ను పరిశీలిస్తున్న ఎండీ వేణుప్రసాద్

ముత్తారం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అడవిముత్తారంలో నాణ్యమైన ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని టీ ఫైబర్ సంస్థ ఎండీ వేణుప్రసాద్ అధికారులను ఆదేశించారు. గత నెల ఇంటింటికి ఇంటర్నెట్ పైలెట్ ప్రాజెక్టు కింద అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని ఎంపిక చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్‌బాబు ఆదేశానుసారం శనివారం అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని టీఫైబర్ ఎండీ వేణుప్రసాద్ సందర్శించారు. ఇంటింటికి ఇంటర్నెట్ కనెక్షన్ ఎలా జరుగుతుంది.. నాణ్యతలో ఏమైనా లోపాలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వేణుప్రసాద్ గ్రామంలో అంతరాయం లేకుండా నాణ్యమైన ఇంటర్నెట్ మరియు టీవీ సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, అధికారులు ప్రణవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీలోకి ఒరిగిన లారీ

మంథని, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఫెర్టిలైజర్స్ భారీ లోడుతో ఉన్న లారీ స్థానిక అంబేద్కర్ చౌక్‌లో ప్రధాన రహదారిలో ఉన్న డ్రైనేజీలో శనివారం దిగబడింది. షాప్ వద్ద అన్‌లోడ్ చేయటానికి వెళ్తున్న క్రమంలో రోడ్డు కింది భాగంలో ఉన్న డ్రైనేజీ పైకప్పు అధిక బరువు కారణంగా పగిలిపోయి వెనుక భాగం టైర్లు అందులో దిగబడిపోయాయి. దీంతో ఒక్కసారిగా లారీ ఎడమవైపు పూర్తిగా వంగిపోయింది. పక్కన రోడ్డుపై ఉన్న పూలబండిలపై ఒరిగింది. కాసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈసమయంలో అక్కడే ఉన్న పూల షాపుల నిర్వాహకులు, ప్రజలు, వాహనదారులకు ప్రమాదం తప్పింది. పోలీసులు వచ్చి లారీని, ట్రాఫిక్‌ను క్లియర్ చేయించారు.

అటవీ భూములను సంరక్షించాలి



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

మెట్‌పల్లి రూరల్, జనవరి, 18 (ఆంధ్ర జ్యోతి) : మండలంలో సర్వే చేపట్టి అటవీ, ప్రభుత్వ భూములను సంరక్షించాలని గ్రా మాల్లోని ప్రజలు డిమాండ్ చేశారు. శనివారం మెట్‌పల్లి ఫారెస్ట్ అధికారులు షౌకత్ అలీ, అరుణ్ కుమార్, చైతన్యశ్రీలకు మాజీ ఎంపీపీ పాలెపు నీలమ్మ ఆధ్వర్యంలో ఆత్మ కూర్, ఆత్మనగర్ గ్రామాల్లోని ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల చుట్టూ ఉన్న వంద ల ఎకరాల్లో ఉన్న అటవీ భూములను కొందరు అక్రమదారులు చెట్లను తొలగించి చదును చేసుకుంటూ కబ్జా లకు పాల్పడుతు న్నారన్నారు. అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా సంరక్షించి మొక్కలు నాటాలన్నా రు. త్వరలోనే గ్రామాల్లో పర్యటించి భూము లను సంరక్షించాలని అధికారులను కోరామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామాల్లోని నాయకులు చౌటపల్లి అంజయ్య, నేరెళ్ల శ్రీధర్, కేసీరెడ్డి నవీన్‌రెడ్డి, శ్రీనివాస్, రాజారెడ్డి, పాల్గొన్నారు.

కల్వర్టుపై నీటి ప్రవాహం

» గుంతలు పడి ప్రమాదకరంగా మారిన వంతెన



కల్వర్టుపై నుంచి పారుతున్న నీటిలో నుంచి వెళుతున్న వాహనదారులు

కోనరావుపేట, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కోనరావుపేట మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిలో లో లెవెల్ వంతెన నిత్యం నీరు పారుతుండడంతో వరద తాకిడికి గుంతలు ఏర్పడి కల్వర్టు ప్రమాదకరంగా మారింది. సిరిసిల్ల నుంచి కోనరావుపేట మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిలో కొన్నేళ్ల క్రితం నిర్మించినలో లెవెల్ వంతెనపై మల్కాపేట రిజర్వాయర్ నీరు నిత్యం ప్రవహిస్తోంది. వర్షాకాలంలోనూ వరద ఉధృతి ఎక్కువ. దీంతో లో లెవెల్ వంతెన కొట్టుకుపోయి గుంతలుగా మారింది. రోజు నీరు ప్రవహిస్తుండడంతో గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రమా దాలకు గురవుతు న్నారు. అధికారులు పాలకులు స్పందించిలో లెవెల్ కల్వర్టుకు నిధులు మంజూరు చేయాలని, హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మండల వాసులు కోరుతున్నారు.

అపస్మారక స్థితిలోకి డ్రైవర్

● ఆర్టీసీ బస్సుకు తప్పిన ప్రమాదం



డ్రైవర్‌ను పరామర్శిస్తున్న డీఎం

మెట్‌పల్లి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఆర్టీసీ బస్సుకు తృటిలో ప్రమాదం తప్పింది. టీజీ 02 యూబి 0228 నెంబర్ గల బస్సు మెట్‌పల్లి నుంచి రాయికల్ వెళ్తుండగా పాత బస్టాండ్ వద్ద డ్రైవర్ సతీష్ ప్రయాణికుల కోసం బస్సును ఆపాడు. ఉన్నట్టుండి ఒక్కసారిగా డ్రైవర్ అపస్మారక స్థితిలోకి వెళ్లి సీట్‌పై పడిపోయాడు. గమణించిన ప్రయాణికులు వెంటనే డ్రైవర్‌ను అంబులెన్స్‌లో ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. తినకపోవడం వల్ల నీరసం వచ్చి కళ్లు తిరిగి పడిపోయినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న డీఎం దేవరాజు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి డ్రైవర్‌ను పరామర్శించారు. ప్రస్తుతం డ్రైవర్ పరిస్థితి నిలకడగా ఉందని, మరో డ్రైవర్‌ను ఏర్పాటు చేసి ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చారు.



త్యాగరాజ స్వామి చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు



పంచరత్న గానం వినిపిస్తున్న శ్రీవిద్య బృందం

వైభవంగా త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

వేములవాడ కల్చరల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామిక్షేత్రంలో త్యాగరాజస్వామి 72వ ఆరాధనోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. రాజన్న ఆలయ ఓపెన్‌స్లాబ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ఆరాధనోత్సవాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. అంతకు ముందు ఆలయ అర్చకులు తెల్లవారు జామున ఉదయం 5.45 గంటలకు స్వస్తి పుణ్యాహవాచనము నిర్వహించారు. ఉదయం 7.25 గంటలకు త్యాగరాజస్వామి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి నగర సంకీర్తన చేపట్టారు. ఆలయ ఈవో వినోద్‌రెడ్డి, ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్, అశోక్ సూపరింటెండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మహేష్ ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి జీవిత చరిత్ర విశేషాలు వివరించారు. ఉదయం 10.30 గంటలకు శ్రీవిద్య బృందం పంచరత్న గానం, భాస్వంత్ శర్మ చేసిన సంగీత కచేరి అలరించాయి.



కూచిపూడి నృత్య ప్రదర్శన చేస్తున్న కళాకారులు

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం

వేములవాడ కల్చరల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న త్యాగరాజస్వామి వారి ఆరాద నోత్సవాల్లో భాగంగా కళాకారులు నిర్వహించిన కచేరీలు, కూచిపూడి నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. శనివారం రాత్రి 8 గంటలకు భో గ ధర్మరాజు బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన అలరిం చింది. కళాకారులను ఆలయ ఈవో వినోద్‌రెడ్డి సన్మానించారు.



బస్‌స్టేషన్‌ను పరిశీలించిన ఆర్‌ఎం

భగత్‌నగర్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ బస్‌స్టేషన్‌లో సంక్రాంతి రద్దీని పురస్కరించుకుని రీజినల్ మేనేజర్ బి రాజు శనివారం పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులను పంపించే విధంగా అధికారులకు సూచనలు అందించారు. కార్యక్రమంలో డిప్యూటి రీజినల్ మేనేజర్ భూపతిరెడ్డి, డిపో మేనేజర్ మల్లయ్య, సురేష్ తదితరులుపాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

భగత్‌నగర్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి మండలంలోని కమాన్‌పూర్ గ్రామానికి చెందిన బూదాసు వెంకటేష్ గాయపడి చికిత్స పొందగా ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్‌ఎస్ చెక్కును కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సిరిపురం నాగప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు సిరిపురం లావణ్య అందించారు.

పీవీ ఫౌండేషన్‌కు అనాథ వృద్ధుడి అప్పగింత

కరీంనగర్ టౌన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద కొన్ని రోజులుగా తిండి లేక అవస్థలు పడుతున్న అంజయ్య అనే అనాథ వృద్ధుడి వివరాలను త్రీటౌన్ పోలీసులు తెలుసుకొని శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమానికి తరలించారు. శనివారం త్రీటౌన్ సీఐ జాన్‌రెడ్డి పీవీ ఫౌండేషన్ నిర్వాహకుడు సీపెల్లి వీర మాధవ్‌ను పిలిపించి అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ జాన్‌రెడ్డి మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధుడు నడవలేని స్థితిలో బాధపడుతున్నట్లు గుర్తించి ఆయన వివరాలు తెలుసుకున్నామని చెప్పారు. వీరమాధవ్ సేవలను సీఐ జాన్‌రెడ్డి, డాక్టర్ అన్వర్, సోమిడి వేణు, గుంజపడుగు ఓంప్రకాశ్, సంపత్‌గౌడ్ తదితరులు అభినందించారు.

దాడి కేసులో రౌడీషీటర్ అరెస్టు

కరీంనగర్ క్రైం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్‌ను దుర్భాషలాడి దాడికి పాల్పడిన రౌడీషీటర్ ఖాజామోయినుద్దీన్ అలియాస్ మతిన్‌ఖాన్(32) శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని కరీంనగర్ రెండో ఠాణా సీఐ కె సృజన్‌రెడ్డి తెలిపారు. కాగజ్‌నగర్‌కు చెందిన ఒక వృద్ధురాలు(70) అనారోగ్యంతో బుధవారం కరీంనగర్‌లోని గుడ్‌లైఫ్ ఆసుపత్రిలో చేరింది. చికిత్స నడుస్తుండగానే ఆమెను డిశ్చార్జి చేయాలని ఈమె మనుమడు అహ్మద్ ఆసుపత్రి డాకర్ అంకిత్ సక్సేనాను కోరాడాని, బిల్లు చెల్లించి తీసుకువెళ్లాలని డాక్టర్ సూచించినట్లు సీఐ తెలిపారు. రాత్రి 10.40 గంటలకు రౌడీషీటర్ మతిన్‌ఖాన్ మరికొంత మంది ఆసుపత్రికి చేరుకుని బిల్లు చెల్లించకుండా వృద్ధురాలిని తీసుకువెళ్లే ప్రయత్నం చేయగా అడ్డుకున్నట్లు తెలిపారు. ఈ సమయంలో మతిన్‌ఖాన్ ఆసుపత్రి డాక్టర్, సిబ్బందిని దుర్భాషలాడి, దాడికి పాల్పడ్డట్లు సీఐ తెలిపాడు. బాధితుడు అంకిత్ సక్సేనా ఫిర్యాదుతో కేసు నమోదు చేసి అరెస్టు చేశామని సీఐ తెలిపారు.

'పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి'


అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొన్నం

చిగురుమామిడి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. చిగురుమామిడి మండలంలోని చిగురుమామిడి, నవాబుపేట, కొండాపూర్, సుందర గిరి, పీచుపల్లి, రామంచ, గ్రామాల్లో నిర్వహించే 8.48 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్‌ను ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తానన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి, సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, బీటీ రోడ్ల ఏర్పాటుకు నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజలకు అనేక విధాలుగా ఆదుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. రానున్న రోజుల్లో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి వ్యక్తికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్నిశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మోసాలపై ఉక్కుపాదం

-చిట్‌ఫండ్స్ మోసాలపై 50 కేసులు, భూ కబ్జాలపై 113 కేసులు

కరీంనగర్ క్రైం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): చిట్‌ఫండ్స్ మోసాలు, భూ ఆక్రమణలు, నకిలీ పత్రాలతో భూకబ్జాలు, రిజిస్ట్రేషన్లకు సంబంధించిన నేరాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గడిచిన ఏడాది కాలంలో చిట్‌ఫండ్స్ నిర్వాహకులు సభ్యులకు డబ్బులు చెల్లించకుండా మోసాలకు పాల్పడిన, వేధింపులకు గురి చేసిన ఘటనలపై 50 కేసులు నమోదయ్యాయి. 16 మంది నిందితులను అరెస్టు చేశారు. ఇందులో తొమ్మిది మంది చిట్‌ఫండ్స్ డైరెక్టర్లు ఉన్నారు. గతంలో చిట్‌ఫండ్స్, ఫైనాన్స్ మోసాలపై అడపాదడపా కేసులు చేయటం మినహా అరెస్టుల వరకు వెళ్లిన సందర్భాలు తక్కువగా ఉండేవి. బాధితులు వందల సంఖ్యలో సీపీని ఆశ్రయించడంతో డబ్బులు చెల్లించకుండా మోసాలకు పాల్పడిన వారిపై పోలీసులు క్రిమినల్ కేసులను నమోదు చేశారు. దీంతో చిట్‌ఫండ్స్ నిర్వాహకులు దారికి వచ్చి బాధితులతో రాజీ కుదుర్చుకుని వాయిదా పద్ధతిలో చెల్లించారు.

●ఏడాది కాలంలో భూఆక్రమణ, నకిలీ పత్రాలతో కబ్జాలు, అక్రమ రిజిస్ట్రేషన్లకు సంబంధించి 1600కు పైగా కమిషనరేట్ కంప్లైంట్ సెల్(సీసీసీ)కి ఫిర్యాదులు అందాయి. నిందితులపై 113 కేసులు నమోదు చేసిన పోలీసులు 179 మందిని అరెస్టు చేశారు. ఇందులో 80 నుంచి 90 శాతం కేసులకు సంబంధించి ఇరువర్గాలు రాజీ కుదుర్చుకున్నాయి. ఫిర్యాదుదారులతో సీపీ వ్యకిగతంగా మాట్లాడుతూ పూర్తి వివరాలు సేకరించి అక్రమార్కులపై పకడ్బందీగా కేసులు నమోదు చేస్తున్నారు.

నగర పాలక సంస్థకు రూ.100 కోట్లు విడుదల చేయాలి


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ యాదగిరి సునీల్‌రావు

కరీంనగర్ టౌన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): నగర పాలక సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం యేటా 100 కోట్ల రూపాయలను అభివృద్ధి పనులకు విడుదల చేయాలని మేయర్ యాదగిరి సునీల్‌రావు కోరారు. శనివారం నగరంలోని తొమ్మిదవ డివిజన్‌లోని కోతిరాంపూర్, అల్కాపురి కాలనీల్లో కార్పొరేటర్ ఐలేందర్‌యాదవ్‌తో కలిసి 26 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గత రాంనగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఈ ప్రాంతమంతా శివారులోనే ఉండడంతో అభివృద్ధికి నోచుకో లేదని, తమ పాలకవర్గం వచ్చిన తర్వాత గత బీఆర్ ఎస్ పాలనలో వందల కోట్లతో పలు అభివృద్ధి పనులను చేపట్టామని చెప్పారు. డివిజన్‌లో మంచినీటి సమస్య, డ్రైనే జీలు, రోడ్ల నిర్మాణాల వంటి పనులు దాదాపు పూర్తి చేశామని, ఇంకా ఎక్కడైనా మిగిలిన ప్రాంతాల్లో కూడా త్వరలోనే అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. నగర విస్తీర్ణం పెరుగడంతో మున్సి పల్‌కు పన్నుల రూపంలో వచ్చే ఆదాయం మౌళిక సదుపాయల కల్పనకు సరిపోవడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి 100 కోట్ల చొప్పున ఇచ్చి అభివృద్ధికి దోహదపడాలని కోరారు. కార్యక్రమంలో డీఈ ఓంప్రకాశ్, అయూబ్‌ఖాన్, ఏఈ గట్టు స్వామి పాల్గొన్నారు.

తుది దశ పనులు పూర్తి చేయాలి

కరీంనగర్ టౌన్: నగరంలో తుది దశకు చేరుకున్న మల్టిపర్పస్ పార్కు, అంబేద్కర్ స్టేడియం స్పోర్ట్స్ కాంప్లెక్సు, హౌజింగ్‌బోర్డులో 24/7 మంచినీటి సరఫరా, ఈక్లాస్ రూమ్ అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని మేయర్ యాదగిరి సునీల్‌రావు అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. శనివారం ఆయన మల్టిపర్పస్ పార్కు, అంబేద్కర్ స్టేడియం స్పోర్ట్స్ కాంప్లెక్సును సందర్శించి ఈనెల 24న ప్రారంభోత్సవాలకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరవుతున్నారని, ఆలోగా పనులన్నిటిని వేగంగా పూర్తి చేయాలని సూచించారు. మల్టిపర్పస్ పార్కు, అంబేద్కర్ స్టేడియం స్పోర్ట్స్ కాంప్లెక్సు, ఈ క్లాస్ రూమ్స్ ప్రారంభించిన అనంతరం హౌజింగ్‌బోర్డుకాలనీలో 24/7 మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని సునీల్‌రావు ప్రకటించారు. హౌజింగ్‌బోర్డుకాలనీలో ఏర్పాటు చేస్తున్న సభలో కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే, అధికారులు ప్రసంగిస్తారని చెప్పారు. ఈకార్యక్రమంలో ఈఈ రొడ్డ యాదగిరి, డీఈ అయూబ్‌ఖాన్, ఏఈలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు 'తపస్' మద్దతు

కరీంనగర్ టౌన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజిరెడ్డికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. తపస్ రాష్ట్ర కమిటీ, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హన్మంతరావు, నవాత్ సురేశ్‌లు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజిరెడ్డిలు తమకు మద్దతు ఇచ్చి ఓట్లు వేయించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మాల మహానాడు నేతపై ఫిర్యాదు

కరీంనగర్ క్రైం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మందకృష్ణ మాదిగను చంపుతానని బెదిరించిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రాంమ్మూర్తిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్‌మాదిగ శనివారం కరీంనగర్ ఒకటో ఠాణాలో ఫిర్యాదు చేశాడు. కార్యక్రమంలో నాయకులు రామంచ భరత్, తడగొండ శంకర్, సాగర్, కృష్ణ, ఆదిత్య పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌కు 'పారమిత' విద్యార్థి

కరీంనగర్ టౌన్, జనవరి 18: న్యూఢిల్లీలో జాతీయ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థి మామిండ్ల చెగువీర ఎంపిక కావడం హర్షణీయమని కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. శనివారం కలెక్టరేట్‌లో చెగువీరను అభినందించారు. ఈకార్యక్ర మంలో విద్యార్థి గైడ్ లలిత్ మోహన్ సాహు, పారమిత డైరెక్టర్ వినోద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం

సుభాష్‌నగర్, జనవరి18 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి మండలం నక్కలపేట గ్రామానికి చెందిన గంగరాజం డెంగ్యూ జ్వరంతో ఉన్న రోగికి గాలిపెల్లి కుమార్ అరుదైన ఏ ప్లస్ రక్తాన్ని అందించాడు. రోగి రక్తకణాలు పడిపోవడంతో సామాజిక కార్యకర్త నవీన్ ద్వారా విషయాన్ని తెలుసుకుని వెంటనే స్పందించి రక్తాన్ని అందించిన కుమార్‌ను పలువురు అభినందించారు.

కురుమ సంఘాన్ని బలోపేతం చేయాలి


కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు కదారి అయిలన్నను సన్మానిస్తున్న నేతలు

గణేశ్‌నగర్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కురుమ ఉద్యోగులు సంఘం నాయకులు కురుమ సంఘాన్ని బలోపేతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు కదారి అయిలన్న అన్నారు. శనివారం ఉజ్వల పార్కు సమీపంలోని జిల్లా కురుమ సంఘ భవనంలో కురుమ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఇటీవల జిల్లా అడహక్ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కదారి అయిలన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె రాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా కదారి అయిలన్న మాట్లాడుచూ కురుమ ఉద్యోగుల సంఘం, కురుమ సంఘానికి వెన్నెముక లాంటిదన్నారు. జిల్లాలోని కురుమ ప్రభుత్వోద్యోగులు అందరిని ఏకతాటిపై తీసుకు రావాలన్నారు. సమావేశంలో కురుమ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బీర్ల బీరయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎల్కపెల్లి లచ్చయ్య, జిల్లా సహాయ కార్యదర్శి మేకల నర్సయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు పోలె గట్టయ్య, పంచాయతీ కమిటి జిల్లా అధ్యక్షులు కొరె గట్టయ్య, కురుమ యువత జిల్లా అధ్యక్షులు కర్రె అనిల్ కుమార్, చొప్పదండి నియోజక వర్గం కురుమ సంఘం అధ్యక్షులు ఒగ్గు మల్లేశం, మాజీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అమ్రోజు భీమయ్య, కురుమ ఉద్యోగ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల బీరయ్య, జిల్లా కోశాధికారి గుంట రవిందర్, పంచాయితీ కమిటి జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లమ్మల కృష్ణం రాజు, సంద శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలి

భగత్‌నగర్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు నైపుణ్యాలను మెరుగు పరుచుకొని ఉద్యోగాలను సాధించాలని కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ సాకేత్‌రామారావు అన్నారు. శనివారం రేకుర్తిలోని కిమ్స్ ఎంబీఏ కళాశాలలో కిమ్స్ కార్నివల్ 2025 కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ విభాగంతో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్‌రావు, అధ్యాపకులు సందీప్, సుమలత, కళ్యాణ్; ఝాన్సి, స్వప్న పాల్గొన్నారు.

కొనసాగుతున్న సర్వే

కరీంనగర్ రూరల్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలంలో శుక్రవారం ప్రారంభించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం సర్వే చేపట్టగా శనివారం సర్వే వంద శాతం పూర్తయ్యింది. ఆరపల్లిలో నిర్వహించిన రైతు భరోసా సర్వేను ఎడీఏ రణదీర్ పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక సర్వే దాదాపు 90శాతం పూర్తయ్యిందని ఎంపీడీవో సంజీవరావు తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుంది


క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న వాణినికేతన్ డైరెక్టర్ రేణుక

కరీంనగర్ స్పోర్ట్స్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని వాణినికేతన్ పాఠశాల డైరెక్టర్ రేణుక అన్నారు. జిల్లా కేంద్రంలోని వాణినికేతన్ బాలవిహార్‌లో స్పోర్ట్స్ మీట్-2025ను శనివారం ఘనంగా ప్రారంభించారు. పాఠశాల డైరెక్టర్ రేణుక క్రీడాజ్యోతిని వెలిగించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం కలుగు తుందని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దృఢమైన శరీరంతోనే దృఢమైన మనస్సు ఉంటుందని అన్నారు.

విద్యా ర్థులు ధ్యాన్‌చంద్, హుస్సేన్ బోల్ట్ లాంటి క్రీడాకారులను ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలని అన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ అంజయ్య, కో ఆర్డినేటర్ సుమశ్రీ, ఇన్‌చార్జి సందీప్‌జైసన్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలి

చొప్పదండి, జనవరి 18(ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. ఈమేరకు పలువురు గ్రామస్థులు సీఎం రేవంత్‌రెడ్డికి శనివారం వినతిపత్రం పంపించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాగంపేట గ్రామంలో 290 మంది రేషన్ కార్డులకు దరఖాస్తు చేస్తే 69మందికి మాత్రమే వచ్చాయని చెప్పారు. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎరుకుల తిరుపతి గౌడ్, యాంసాని మల్లేష్, బొమ్మరవేని సంతోష్, సిరవేణి సమత, అలిశెట్టి మల్లేశం, దీకొండ అనిల్ కుమార్, పెరం పవన్, రాచకొండ లక్ష్మణ్, దుర్మట్ల శైలజ, నీలం మమత, బొమ్మరవేని రవి పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

హుజూరాబాద్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే సీఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై అక్రమ కేసులు పెట్టాలని చూస్తే భయపడబోమన్నారు. కార్యక్రమంలో బి శ్రీనివాస్, తిరుమల్‌రెడ్డి, ముత్యరాజు, రమేష్, శ్రీనివాస్, కుమార్, లావణ్య, సుశీల, రవీందర్‌రావు, పూర్ణచందర్, నరేష్, ఇమ్రాన్, అమ్జద్, శ్రీధర్, సతీష్, శ్రీదేవి, తిరుపతి, కృష్ణ, వివేక్, రమేష్, శ్రీను, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పీవీ విగ్రహం ఏర్పాటుకు సహకరించాలి

హుజూరాబాద్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్‌లో మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని శనివారం కలెక్టర్ పమేలా సత్పతికి పీవీ సేవా సమితి సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీవీ సమితి అధ్యక్షుడు తూము వెంకట్‌రెడ్డి, అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు మనోజ్ మాట్లాడుతూ హుజూరాబాద్‌లో పీవీ విగ్రహ ఏర్పాటుకు పార్టీలకతీతంగా నాయకులు, ప్రజా సంఘాలు సహకరించాలని కోరారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలి

● ప్రజాసంఘాల జాతీయ నాయకుడు పొలాడి రామారావు


గుండ్లపల్లిలో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

కరీంనగర్ టౌన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని రైతు, ప్రజాసంఘాల జాతీయ నాయకుడు పొలాడి రామారావు కోరారు. శనివారం నగరంలోని సంఘ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● టీడీపీ అసెంబ్లీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కల్యాడపు ఆగయ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నునావత్ అనసూర్యనాయక్, రొడ్డ శ్రీనివాస్, దామెర సత్యం, సందబోయిన రాజేశం, నాగుల బాలగౌడ్, ఎర్రవెల్లి రవీందర్, ఎలిమిల్లి కిషన్, రొడ్డ శ్రీధర్, ఇట్ట మల్లేశం, తాటికోడ శేఖర్, ఆకుల కాంతయ్య, దాసరి రామకృష్ణారెడ్డి, సాన రమేశ్వర్‌రెడ్డి, కుంబాల కిష్టయ్య, ఎర్రవెల్లి వినీత్, సర్దార్ జోగిందర్ సింగ్, ఎల్ భా స్కర్‌శర్మ, వెల్ముల లక్ష్మన్‌రావు, పెరుమాండ్ల సతీష్, పాల్గొన్నారు.

● శంకరపట్నం: మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద శనివారం దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టీడీపీ, అడ్ హక్ కమిటీ పార్లమెంట్ సభ్యుడు మోరె ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో నాయకులు దాసారపు సాగ ర్, బైరి తిరుపతి, షాబీర్, మహ్మద్ అలీ, కదిరె కొంరయ్య, బూర్ల కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

● గంగాధర : గంగాధరలో టీడీపీ మండలాధ్య క్షుడు మల్కా పురం రాజేశం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు వైద భూపతి, మధు, బాలు, నర్సయ్య, శంకర్, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

● గన్నేరువరం: గుండ్లపల్లిలో టీడీపీ మండల అడహక్ కమిటీ కన్వీనర్ గుండ పర్శరాంగౌడ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు మల్లయ్య, వెంకటేష్, కొమురయ్య, మల్లేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

21, 22వ తేదీల్లో వార్డుసభలు

హుజూరాబాద్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ పట్టణంలోని 30 వార్డుల్లో ఈ నెల 21, 22న వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కోసం వార్డుసభలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు సభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆలయానికి బోరు సౌకర్యం

హుజూరాబాద్ రూరల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): వెంకట్రావ్‌పల్లి గ్రామంలోని శివాలయానికి నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ సహకారంతో శనివారం బోర్ వేశారు.. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలా ధ్యక్షుడు కొల్లూరి కిరణ్, నాయ కులు సంపత్, శ్రీనివాస్, విజేందర్, సురేందర్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

జమ్మికుంట రూరల్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): కోరపల్లి, వేంకటేశ్వర్లపల్లి గ్రామాల్లోని నిరుపేద దళితుల భూములను అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ రమేష్‌బాబుకు గ్రామస్థులు శనివారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

పనుల పరిశీలన

జమ్మికుంట, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గల వైకుంఠధామం పనులను మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దంపల్లి మూల మలుపు వద్ద రోడ్డుకు ఇరువైపు లా పెరిగిన చెట్లను సిబ్బంది చేత తొలగింపజేశారు. ఏపుగా పెరిగిన చెట్ల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, తొలగించామని తెలిపారు.

ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా హరిప్రసాద్

హుజూరాబాద్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ మండల ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తలకొక్కుల హరిప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని శిశు మందిర్ పాఠశాలలో శనివారం అసోసియేషన్ సభ్యుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో యాకుబ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

మహిళా ప్రాంగణం అభివృద్ధికి చర్యలు


మహిళా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మహిళా ప్రాంగణం అభివృద్ధికి చర్యలు తీసుకుంటాని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని ఎల్ ఎండీ కాలనీలో ఉన్న దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా ప్రాంగణాన్ని శనివారం ఆయన సందర్శించారు. ప్రాంగణంలో ఉన్న వివిధ భవనాలను, కుట్టు శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం ప్రాంగణ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటట్లాడుతూ మహిళా ప్రాంగణాన్ని సక్రమంగా నిర్వహించడం ద్వారా మహిళల శిక్షణా కేంద్రాల అభివృద్ధితో పాటు వారి ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు తోడ్పడుతామని అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ ఎంపీపీ కుంట రాజేందర్‌రెడ్డి, నాయకులు పులి కృష్ణ, శ్రీనివాస్, అంజయ్య, సంపత్‌రెడ్డి, రాము, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

'కవ్వింపు చర్యలకు పాల్పడొద్దు'

గంగాధర, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడొద్దని కాంగ్రెస్ యువజన జిల్లా నాయకుడు కదారి కుమార స్వామి అన్నారు. గంగాధరలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వ్యక్తిగత అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ ఇంటిని ముట్టడించారని చెప్పారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఎస్సీఎస్టీ కేసునమోదు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కొనసాగుతున్న సర్వే

ఇల్లందకుంట, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాచపల్లి, చిన్నకోమటిపల్లి, మల్లన్నపల్లి, కనగర్తి గ్రామాల్లో ఎంపీడీవో పుల్లయ్య ఆధ్వర్యంలో శనివారం క్షేత్ర స్థాయిలో పంట సాగు చేయని భూములను పరిశీలించారు. ఇప్పటి వరకు 80శాతం పూర్తయిందని తెలిపారు.

పరిమితికి మించి ప్రయాణికులను తరలించొద్దు

హుజూరాబాద్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఆటోలో పరిమితి మించి ప్రయాణికులను తరలించకూడదని హుజూరాబాద్ ఎంవీఐ కంచి వేణు అన్నారు. పట్టణంలో పోతిరెడ్డిపేట, జూపాక, సిర్సపల్లి ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత మహోత్సవంలో భాగంగా శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వల్ల చాలా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. డ్రైవర్లు ఇన్సూరెన్స్ రెన్యువల్, ట్యాక్స్, పొల్యూషన్, లైసెన్స్, వాహన పత్రాలు వెంట ఉండేలా చర్యలు తీసుకోవా లన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని డ్రైవర్లకు సూచించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డు శ్రీకాంత్, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.


ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ వేణు